జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సిద్దిపేట
గురువారం | 16 | అక్టోబర్ | 2025 | పేజీలు : 10

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

దేశంలోనే తెలంగాణ ముందంజ
గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలి
ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర మంత్రుల వీడియో కాన్ఫరెన్స్

7 లో





# మహా పాదయాత్ర

- సిద్ధిపేట నుండి శబరిమల
- ఐదు రాష్ట్రాలు1440 కిలోమీటర్లు
- యాత్ర ప్రారంభానికి భక్తుల నీరాజనం

సిద్దిపేట, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)...

ఆధ్యాత్మికకు మారుపేరుగా నిలుస్తున్న సిద్దిపేట మరోమారు సరికొత్త కార్యక్రమానికి వేదికైంది. కార్యక్రమం ఏదయినా సిద్దిపేట నుండి మొదలు అన్నమాట మరోమారు నిరూపితమైంది. 1400 కిలోమీటర్ల దూరాన్ని ఐదు రాష్ట్రాల మీదుగా చేరుకునే బృహత్తర సాహసయాత్ర బుధవారం నాడు మొదలయ్యింది. గత యేడు కూడా సిద్దిపేట నుండి శబరిమలై కు పాదయాత్ర చేసిన మాలాదారులు మరోమారు క్లిష్టమైన పరిస్థితులకు ఎదురొడ్డి అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరారు అయ్యప్ప స్వాములు. అయ్యప్పల మహా పాదయాత్ర బుధవారం జిల్లా కేంద్రంలోని కోటిలింగేశ్వర స్వామి దేవాలయంలో సాయంత్రం సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల జెండా ఊపి ప్రారంభించారు. విభిన్న వేషధారణలతో కళాకారులు, మంగళ వాయిద్యాలతో, డప్పుల మోతలతో, అయ్యప్ప నామస్మరణతో అంగరంగ వైభవంగా మహాపాదయాత్ర ప్రారంభమైనది. మహా పాదయాత్రకు భక్తులు అడుగడుగునా నీరాజనం పలికారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. దాతలు బియ్యము, పప్పులు, కూరగాయలు, అటుకులు, మురుమురాలు, చిప్స్ మొదలగు వివిధ రకాల ఆహార సామాగ్రిని స్వచ్ఛందంగా, భక్తితో సమర్పించి అయ్యప్ప

మిగతా 2లో..



## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

జిల్లా అధ్యక్షులకే పూర్తిస్థాయి అధికారాలు
జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం
బ్లాక్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం
పాల్గొన్న ఏఐసిసి పరిశీలకురాలు జ్యోతి రాథోడ్,
రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి ) : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని తిరుమల గార్డెన్ లో హుస్నాబాద్ బ్లాక్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం నిర్వహించగా

మిగతా 2లో..

## డిఆర్ సిసి, కంపోస్ట్ షెడ్ లను పర్యవేక్షించిన జిల్లా అడిషనల్ కలెక్టర్



7లో..

## మధ్యాహ్న భోజన మెనూ కేవలం కాగితాలపైనేనా మారని పాఠశాలల తీరు



8లో..

# నిర్లక్ష్యానికి నిదర్శనం

### బాల వికాస వాటర్ ప్లాంట్ ను పట్టించుకునేదెవరు?




చిన్నకోడూరు, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి): మండల కేంద్రమైన చిన్నకోడూరు ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన బాల వికాస వాటర్ ప్లాంట్ ఇప్పుడు శిథిలావస్థకు చేరింది. పరిశుభ్రమైన నీటిని అందించడమే

మిగతా 2లో..

# నిర్లక్ష్యానికి నిదర్శనం

మొదటి పేజీ తరువాయి..

లక్ష్యంగా కొన్ని సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్ను ప్రారంభించగా నిర్వహణ చర్యలు సరిగా లేకపోవడంతో ప్రస్తుతం తాగునీటి కొరత ఎదురైంది.ప్రారంభంలో పథకం బాగానే సాగినప్పటికీ రాను రాను ఫిల్టర్లు మార్చకపోవడం, తదితర సమస్యలను పరిష్కరించకపోవడంతో ప్లాంట్ నిర్వహణ పూర్తిగా నిలిచిపోయింది. పరికరాలు కాలక్రమేణా దెబ్బతిన్నా, మరమ్మతుల కోసం దాదాపు ఎనిమిది నెలలుగా ఎవ్వరూ ముందుకు రావటంలేదు. మిషన్ భగీరథ నీరు తాగుదామన్న వాసన వస్తున్నాయని దీంతో నిత్యం తాగునీటికి ఇబ్బందులు తప్పటం లేదంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బాల వికాస నీటి కేంద్రాన్ని తిరిగి ప్రారంభించాలని ఎన్ని సార్లు చెప్పినా ఎవరు పట్టించుకోవటం లేదంటూ ఇప్పటికైనా ప్రజల తాగునీటి కష్టాలను గుర్తించి ప్లాంటు మరమ్మతులను చేయించి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## పోషణపై చైతన్యమే లక్ష్యం

### ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం



చిన్నకోడూరు, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి) :ఆరోగ్యవం తమైన సమాజం కోసం పోషణపై చైతన్యమే తమ లక్ష్యమని సీడీపీఓ శారద, ఎంఈవో యాదవరెడ్డి తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నాడుమండల పరిషత్ కార్యాలయం లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతులిత ఆహారం తీసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు.పోషకాహార లో పం కారణంగా పిల్లలు, గర్భిణీలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదు ర్కొంటున్నారని, ప్రతి కుటుంబం రోజువారీ ఆహారంలో కూరగా యలు, పండ్లు, పప్పులు తప్పనిసరిగా చేర్చాలని సూచించారు. పోషణాభియాన్ లో భాగంగా బాలల ఆరోగ్యం, గర్భిణీ, బాలింత పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ సలీం, అంగ న్వాడీ సూపర్వైజర్ మహాలక్ష్మి, అంగన్వాడీలు,ఆశా వర్కర్లు,పాల్గొన్నారు.

# మహా పాదయాత్ర

మొదటి పేజీ తరువాయి..

స్వాముల ఆశీస్సులు అందుకున్నారు. శ్రీ అఖిల అయ్యప్ప శబరిమలై ట్రస్ట్, సిద్దిపేట కోటిలింగాల అయ్యప్ప సన్నిధానం ల ఆధ్వర్యంలో ప్రారంభమైన మహా పాదయాత్రలో వివిధ ప్రాంతాల నుంచి 120 మంది అయ్యప్ప స్వాములు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ , కర్ణాటక , తమిళనాడుల మీదుగా కేరళ రాష్ట్రం లోకి ప్రవేశించిన అయ్యప్ప పాదయాత్రికులు 1440 కిలోమీటర్ల దూరం ప్రయాణించవలసి వస్తుంది. నవంబర్ 26 న మహా పాదయాత్ర ముగుస్తుంది ఈ పాదయాత్రలో పాల్గొన్న వారు నేరుగా శబరిమలైలోని 18 మెట్లను అధిరోహించి స్వామిని దర్శించుకునే అవకాశం కలుగుతుంది. మహా పాదయాత్రలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రకాల వృత్తుల అయ్యప్ప మాలదారులు ఉన్నారు. వీరి వెంట దాతలు సమకూర్చిన వివిధ రకాల వస్తువులతోపాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి ఒక కారు కూడా ఉంటుంది. ప్రతిరోజు ఉదయం 3 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు , ఆ తర్వాత సాయంత్రం నాలుగు గంటల నుంచి 7 గంటల వరకు మహా పాదయాత్ర జరుగుతుంది. ప్రతిరోజు సుమారు 32 కిలోమీటర్ల ప్రయాణం సాగుతుంది. నిర్దేశించుకున్న కేంద్రాల వద్ద అయ్యప్ప స్వాములు బిక్ష తీసుకుంటారు. పూజలు చేసుకుంటారు. నిద్ర పోతారు. ఈ పాదయాత్రలో 20 సంవత్సరాలు నుంచి 70 సంవత్సరాల మధ్య





వయస్కులైన వివిధ వర్గాల వారు ఉన్నారు. ప్రతిరోజు ఉదయం అంబలి లేదా తేనీరు, మధ్యాహ్నం బిక్ష, సాయంత్రం అల్పాహారం ఉంటుంది.

కోట్ల జప పుణ్యం..

మహా పాదయాత్ర లక్ష్యం..

మహా పాదయాత్ర సారథులు గడప నాగరాజు స్వామి, మధుసూదన్ రెడ్డి స్వామి, యాదవ రెడ్డి స్వామి తదితరులు మీడియాతో మాట్లాడుతూ మహా పాదయాత్ర వల్ల లక్షల కోట్ల జపం, అయ్యప్ప నామస్మరణం జరుగుతుందని తెలిపారు. పాదయాత్రలో పాల్గొన్న అయ్యప్ప స్వాములకు ఆరోగ్యం ,ధైర్యము, విశ్వాసం లభిస్తాయని చెప్పారు. కోరిన కోరికలు , మొక్కులు తీరిన అయ్యప్ప స్వాములు ఉత్సాహంగా మహా పాదయాత్రలో పాల్గొంటారని తెలిపారు. సహకారం, సమన్వయం, ఆధ్యాత్మికం స్వాములను ఒక్కటిగా చేస్తుందని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో అడుగడుగునా అన్ని వర్గాల ప్రజలు భజనలతో స్వాగతం పలికి , పండ్లు, అల్పాహారాలు, బిక్షలు అందించి ఆశీస్సులు పొందుతారని తెలిపారు. ముఖ్యంగా చివరి రోజు శబరిమలై సమీపంలోని పులిమేడు గుట్టల్లో 12 కిలోమీటర్ల పాదయాత్ర ప్రతికూల , ప్రమాదకర పరిస్థితులలో సాగుతుందని తెలిపారు. అయ్యప్ప ఆశీస్సులతో , ప్రజల సహకారంతో ఈ పాదయాత్ర విజయవంతంగా కొన్ని సంవత్సరాలు నుంచి సాగుతుందని తెలిపారు.



# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

మొదటి పేజీ తరువాయి..

ముఖ్య అతిథులుగా ఏఐసీసీ పరిశీలకురాలు జ్యోతి రాథోలే, చొప్పదండి ఎమ్మెల్యే సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి పూర్తిస్థాయి అధికారం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కొత్త విధానాన్ని తీసుకువచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పనిచేయాలన్నారు..పదవుల్లో ఉండడం గొప్ప కాదని పదవిలో ఉండి తన బూత్ లో గెలవాలని అప్పుడే ఆ లీడర్ బలం నిరూపణ అవుతుందన్నారు. రాబోయే మున్సిపల్ సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ కోసం పనిచేసే వారికి, 5 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న వారికి పదవులు దక్కుతాయన్నారు. హర్యానా రాష్ట్రానికి చెందిన దళిత ఐపీఎస్ అధికారి ఉన్నతాధికారుల వేధింపులపై 8 పేజీల లేఖ రాసి ఈనెల 7వ తేదీన తన ఇంటిలో తుపాకితో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారని దేశంలో ఐపీఎస్, ఐఎఎస్ అధికారులకు సైతం రక్షణ లేకుండా పోయిందన్నారు. వారం రోజులుగా శవాన్ని మార్చురీలో ఉంచి న్యాయం చేయాలని పూరన్ కుమార్ భార్య నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. పూరణ్ కుమార్ హైదరాబాద్ వాసి కావడం దళిత కుటుంబంలో పుట్టి ఐపీఎస్ స్థాయికి ఎదిగారని అన్నారు. దళితులపై బిజెపి పాలకుల నిరంకుశత్వాన్ని దేశ,





రాష్ట్ర ప్రజలు గమనించాలని అన్నారు. జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై తన మాటలను మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ వక్రీకరించారని అన్నారు. సోదరి మాగంటి సునీత ఎక్కడ మీటింగ్ పెట్టిన ఏడవాలని, ఏడుపుతో సానుభూతి పొంది గెలవాలని బిఆర్ఎస్ నాయకులు చెప్పడంతో ఆమె అదేవిధంగా ఏడుస్తుందన్నారు. గడచిన పదేళ్లలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఏం పనులు చేశారో చెప్పి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయాల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, చిత్తారి రవీందర్, ముత్యాల సంజీవరెడ్డి,వెన్న రాజు, బూరుగు కృష్ణస్వామి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

### సిద్ధార్థ కాన్సెప్ట్ స్కూల్లో చిత్రపటానికి పూలమాలు

### అబ్దుల్ కలాం అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి

### ట్రెస్మా దుబ్బాక మండల అధ్యక్షులు రవీందర్




దుబ్బాక ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి): అబ్దుల్ కలాం ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని ట్రెస్మా దుబ్బాక మండల అధ్యక్షులు రవీందర్ అన్నారు. బుధవారం రోజున సిద్ధార్థ కాన్సెప్ట్ స్కూల్లో అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశ రాష్ట్రపతిగా దేశానికి చేసిన సేవలు విద్యార్థులకు వివరించి భవిష్యత్తులో విద్యార్థులు కూడా అబ్దుల్ కలాం గారిని ఆదర్శంగా తీసుకుని దేశ సేవలో ముందు ఉండాలని దిషానిర్ధేశం చేశారు. అబ్దుల్ కలాం వినయపూర్వకమైన ప్రారంభం, శాస్త్రీయ విజయం మరియు అంకితభావంతో కూడిన ప్రజా సేవ, అతనికి 'భారతదేశ క్షిపణి మనిషి' మరియు 'ప్రజల రాష్ట్రపతి' బిరుదులను సంపాదించిపెట్టిందని, రామేశ్వరంలో జన్మించిన ఆయన భారతదేశ అంతరిక్ష మరియు క్షిపణి కార్యక్రమాలలో కీలక వ్యక్తి అయ్యాడన్నారు. దేశం యొక్క మొట్టమొదటి ఉపగ్రహ ప్రయోగ వాహనం మరియు గైడెడ్ క్షిపణుల అభివృద్ధికి గణనీయంగా దోహదపడ్డాడు. తరువాత ఆయన 2002 నుండి 2007 వరకు భారతదేశ 11వ రాష్ట్రపతిగా పనిచేశారని ,ఆ తర్వాత ఆయన బోధన, రచన మరియు ప్రజాసేవ పట్ల తనకున్న మక్కువకు తిరిగి వచ్చారన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆయన ఆశ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రధానోపాధ్యాయుల సస్పెన్షన్ ఎత్తివేయాలి

### టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి

తొగుట అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి):మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపిస్తూ బద్దిపడిగ ప్రధానోపాధ్యాయులు పద్మని సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. పాఠశాలల్లో సమస్యల సేకరణ, సభ్యత్వ కార్యక్రమాన్ని తొగుట మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు, బిల్లులు నాలుగు నెలల నుండి పెండింగ్ లో ఉన్నాయని బిల్లులు చెల్లించకపోవడం వల్ల భోజనంలో నాణ్యత లోపిస్తుందనేది వాస్తవం అని, ప్రధానోపాధ్యాయులకు పర్యవేక్షణ అధికారం మాత్రమే ఉందనీ, పూర్తిగా బాధ్యత లేదన్నారు. అయినప్పటికీ నాణ్యమైన భోజనాన్ని అందించే ప్రయత్నం చేస్తున్నామని ఇలాంటి సందర్భంలో ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ ఉపాధ్యాయ వర్గాన్ని భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు 8 నెలల నుండి వేతనాలు రావడం లేదని వెంటనే జిల్లా కలెక్టర్ వేతనాలు విడుదల చేయాలని టిపిటి పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. పెండింగ్ బిల్లుల కొరకు ప్రతి నెలా 700 కోట్లు ఇస్తామని టీజీఈజెఏసి నాయకులకు హామీ ఇచ్చి రెండు నెలలు మాత్రమే చెల్లించారని, గత నెలలో సుమారు 200 కోట్ల విలువైన ఒక నెల జీపీఎఫ్ బిల్లులు మాత్రమే చెల్లించారని ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చెల్లించాల్సిన ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని, హెల్త్ కారడ్స్ నిబంధనలు రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తొగుట మండలంలోని బండారుపల్లి ,పెద్దమాసాన్ పల్లి, ఎల్లారెడ్డిపేట్, ఘనపూర్, గుడికందుల, కాన్గల్, తొగుట, జప్తిలింగారెడ్డిపల్లి లింగాపూర్, వెంకటరావుపేట, చందాపూర్ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ జి. జానకి రాములు, జిల్లా కార్యదర్శి జి. శివాజీ మండల అధ్యక్షులు బి రాములు, ప్రధాన కార్యదర్శి బాలరాజు నాయకులు మోహన్, అమరేందర్ రెడ్డి, వెంకట నర్సింగం, బ్రహ్మం పాల్గొన్నారు.




# రాష్ట్ర ఉత్తమ మెంటర్ ఉపాధ్యాయురాలు గా రజిత ఎన్నిక

### మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందజేత

### హర్షం వ్యక్తం చేసిన పాఠశాల ఉపాధ్యాయులు

దుబ్బాక ప్రతినిధి , అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి): ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండరడ్స్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిన్న జరిగిన మనక్ మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉత్తమ మెంటర్ 2025 పురస్కారాన్ని దుబ్బాక పట్టణంలోని జె డ్పి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు బి. రజిత అందుకున్నారు. నిన్న మంగళవారం రోజున బేగంపేటలోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తం కుమార్ రెడ్డి ఆమెకు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఉత్తమ మేటర్ 2025 పురస్కారాన్ని అవార్డు ను అందించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు మరింత విద్యా నైపుణ్యాన్ని అందించేందుకు కృషి చేస్తారని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ... నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 ఉత్తమ ఇంటర్ అవార్డు మా స్కూల్ ఉపాధ్యాయులైన రజిత గారికి రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు




ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపాల్, ఉపాధ్యాయులు స్వప్న, పద్మ, రామచంద్రా, నాగేశ్వర్ రావు, మంజుల, గాయత్రి, ఉమా, నాగరాణి, రమాదేవి, రజిత, సదాలక్ష్మి, సవిత, ఈశ్వర్, గణేష్, రవి, జనార్దన్ రెడ్డి, తదితరులు వారిని అభినందించారు.

# జమాయితే ఇస్లామి హింద్ఆధ్వర్యంలో

# యాంటీ అవేర్నెస్ క్యాంపులు




సిద్దిపేట అర్బన్ అక్టోబర్15(ప్రజాజ్యోతి): జమాయితే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్, ఆల్కహాల్ అవేర్నెస్ క్యాంపులు నిర్వహిస్తున్నట్టు సిద్దిపేట జిల్లా ఒఐఎ, ప్రెసిడెంట్ ఆతిఫుద్దీన్ అహ్మద్ తెలిపారు. బుధవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 15 నుండి 25 సంవత్సరాల లోపు యువత డ్రగ్స్ కు బానిస అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్, ఆల్కహాల్ లాంటి మహమ్మారిలను తరిమికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల్లో, యువతల్లో డ్రగ్స్, ఆల్కహాల్, లాంటి విష పదార్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రపంచం లోనే అత్యధిక యువ జనాభా ఉన్న దేశం భరత దేశం అని యువత మత్తుకు బానిస అయితే దేశ అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు. అందులో భాగంగా ఒఐఎ ఒక ప్రణాళికని రూపొందించిదని,జిల్లా లో ఉన్న విద్యా సంస్థలు, పబ్లిక్ కార్నర్స్, గెట్ టూ గదర్,పబ్లిక్ మీటింగ్స్,1:1మీటింగ్స్ ఏర్పాటు చేసి యాంటీ డ్రగ్స్, ఆల్కహాల్ లాంటి మహమ్మారిలపై అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ సమావేశం లో సంస్థ సభ్యులు అబ్దుల్ ఖుద్దుస్,హబీబ్,అబ్దుల్ రెహమాన్,కరీముద్దీన్,రియాసత్ అలీ,ఆదాబ్ మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోగుల ఆరాధ్య దైవం డాక్టర్ హేమరాజ్ సింగ్

### ప్రభుత్వ ఆసుపత్రిలో మరో అరుదైన ఆపరేషన్

### 4 కిలోల 100 గ్రాముల గడ్డ తొలగింపు



దుబ్బాక ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి): దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో మరో అరుదైన ఆపరేషన్ చేసి ఉత్తమ ఆస్పత్రిగా పేరుగాంచింది. వివరాల్లోకి వెళితే మహారాష్ట్ర మహిళా కు తెలంగాణ రాష్ట్రము లోని దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి లో అరుదైన ఆపరేషన్ జరిగింది. దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో మహారాష్ట్ర లోని నాందేడ్ గ్రామానికి చెందిన జయ వయస్సు 30 సంవత్సరాలు, గత సంవత్సర కాలం నుండి కడుపు నొప్పి తో బాధ పడుతూ మహా రాష్ట లోని అనేక ఆసుపత్రిలు తిరుగుతే డబ్బులు ఖర్చు అవుతాయాన్ని చెప్పగానే వాళ్ళ బంధువులు ధ్వారా తెలుసుకొని మూడు రోజుల క్రితం దుబ్బాక ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ ను కలవగా వైద్య పరీక్షల అనంతరం ఈ రోజు జయ కు ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఆపరేషన్ చేసి, 15సెంటిమిటర్ల ఓవరియన్ మాస్ గడ్డ ను ,సుమారు 4 కిలోల 100గ్రాముల తొలగించడం జరిగిందనీ డాక్టర్ హేమరాజ్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం పెషేంట్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**తొగుట మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**రెండు రోజుల్లో మక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం**



తొగుట అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి): వానాకాలం సీజన్ లో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తొగుట మండల కేంద్రంలో గల మార్కెట్ యార్డు, తుక్కాపూర్ గ్రామంలో బుదవారం దుబ్బాక నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి తో కలిసి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధి తో ఉందని, అందులో భాగంగానే నేడు మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, రాబోయే రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ సూచనల మేరకు అధికారులు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేసిన పదిహేను రోజుల వరకు కూడా రైతులకు వరి ధాన్యం డబ్బులు అకౌంట్లో వేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక త్వరితగతిన రైతులకు డబ్బులు వారి అకౌంట్లలో వేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ డబ్బులను అందిస్తున్నామని, రైతులకు ఇబ్బందులు లేకుండా వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. మక్కజొన్న ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కు మార్క్ ఫెడ్ డి.ఎం తో మాట్లాడటం జరిగిందని రాబోయే రెండు రోజుల్లో తొగుట మండలంలో మక్కజొన్న కొనుగోలు కేంద్రాలు సైతం ప్రారంభం జరుగుతుందని హామీ ఇచ్చారు. వరి ధాన్యం కొనుగోలులో ఏవైనా సమస్యలు ఉంటే ఆత్మా కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి కి దృష్టికి తీసుకొని వస్తె వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం తుక్కాపూర్ గ్రామంలో దూలం నాగరాజు ఇటీవల అనారోగ్యానికి గురవడంతో చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించారు. నాగరాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన వైద్యులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆక్కం స్వామి, నాయకులు చెరుకు విజయ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పాగాల కొండల్ రెడ్డి, బి.స్వామి, చిక్కుడు స్వామి, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



**గోవర్ధనగిరి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

తొగుట మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీఏ, డ్వాక్రా మహిళలు బుదవారం ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోయేటి శ్రీనివాస్, మాజీ డైరెక్టర్ దుబ్బాక కనకయ్య, వార్డు సభ్యులు అయ్యవారి పరమేశ్వర్, లింగం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు సిపిఆర్ శిక్షణ



సిద్దిపేట,అక్టోబర్ 15,(ప్రజాజ్యోతి): ప్రతి పౌరుడికి సిపిఆర్ గురించి అవగాహన ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ అన్నారు.జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సిపిఆర్ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమంను జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు.కలెక్టరేట్లో పనిచేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు ఈ శిక్షణలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ధనరాజ్ మాట్లాడుతూ ఈ శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అత్యవసర సమయంలో సిపిఆర్ ప్రక్రియను వినియోగించి ప్రాణాలను కాపాడాలన్నారు.పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు వంటి ప్రదేశాల్లో కూడా సిపిఆర్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రతీ పౌరుడు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు.ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని, ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు.పని ఒత్తిడిని తగ్గించుకోవడం, ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకపోవడం చాలా ముఖ్యం అని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ చేస్తున్నప్పుడే వెంటనే 108కి కాల్ చేసి పేషెంట్ని పంపితే ప్రాణాలు పూర్తిగా కాపాడవచ్చన్నారు.తరువాత ఉద్యోగులను గ్రూపులుగా విభజించి, వైద్య అధికారులు సిపిఆర్ చేయు విధానం ప్రాక్టికల్గా చూపించి శిక్షణ ఇచ్చారు.ఉద్యోగులు ఒక్కొక్కరుగా పాల్గొని సిపిఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య,సిపిఆర్ జిల్లాకోఆర్డినేటర్ డాక్టర్ వినోద్ బాబ్జి,డాక్టర్ శ్రీకాంత్ యాదవ్,వైద్య అధికారులు, జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మాచిన్పల్లి మల్లన్నగుట్ట వద్ద చిరుత పులి సంచారం కలకలం

దౌల్తాబాద్ అక్టోబర్ 15: ప్రజా జ్యోతి మండల పరిధిలోని మాచిన్పల్లి గ్రామ సమీప మల్లన్నగుట్ట ప్రాంతంలో చిరుత పులి సంచారం కలకలం రేపింది. నిన్న సాయంత్రం గ్రామస్థులు పొలాల వద్దకు వెళ్లిన సమయంలో చిరుత పులి కనిపించినట్లు తెలిపారు. ఈ సమాచారంతో అటవీ శాఖ అధికారులు హమ్మద్ హుస్సేన్, జహంగీర్, వాను అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. చిరుత జాడలను గుర్తించేందుకు అధికారులు మల్లన్నగుట్ట పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక కెమెరాలు ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాత్రి సమయంలో పొలాల వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ అధికారులు సూచించారు.



## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు రాయపోల్ విద్యార్థుల ఎంపిక



రాయపోల్.' అక్టోబర్ 15(ప్రజా జ్యోతి ): .సిద్ధిపేట జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 14-10-2025 నాడు గజ్వేల్ లో జరిగిన జోనల్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ విద్యార్థులు అ.యశ్వంత్ మరియు ఎ.సౌమ్య అండర్ 14 విభాగంలో ద్వితీయ స్థానం సాధించి పెద్దపల్లి లో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనరాని, అలాగే సంగారెడ్డిలో జరిగే అండర్ 19వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు అ.సంజన ఎంపికైదని మండల విద్యాధికారు సత్యనారాయణ రెడ్డి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి గురువారం తెలిపారు. ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లుగారు మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కాగా రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికపోవడం పట్ల గ్రామస్తులు. యువజన సంఘాలు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రాజెక్టులకు ఉప కాలువలు నిర్మించాలి

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

### తొగుట లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

### ప్రారంభించిన ఎమ్మెల్యే

తొగుట అక్టోబరు 15, (ప్రజాజ్యోతి): కేసీఆర్ హాయాంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులు నిర్మించి, ప్రధాన కాలువలు నిర్మించి కాళేశ్వరం నుండి నీళ్లు తీసుకొని వస్తే కాంగ్రెస్ పాలనలో ఉప కాలువల నిర్మాణం చేస్తారా అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. తొగుట వ్యవసాయ మార్కెట్ లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోళు కేంద్రాన్ని బుదవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంకు రైతులపై చిత్తశుద్ధి లేదని, రైతులు ఆరుగాళం కష్టపడి పండించిన మొక్కజొన్నలు మద్దతు ధరలేక దళారుల పాలవుతున్నా కొనుగోళు కేంద్రాలు ప్రారంబించడం లేదన్నారు. రేపటిలోగా మొక్కజొన్న కేంద్రాలు ప్రారంభించకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తామన్నారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా సన్న ధాన్యంకు బోనస్ డబ్బులు ఇవ్వకపోవడం రైతులను దోకా చేయడమే అవుతుందన్నారు. ఈ సారి వర్షాలు విస్తారంగా కురిసాయని వర్షాకాలం పంటల దిగుబడి పెరుగుతుందని, యాసంగి సాగు పెరుగుతుందని రైతులకు విత్తనాలతో పాటు యూరియా ఎరువులు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పంట సాగు పెరిగినప్పుడు ధాన్యం కొనుగోళ్ల సమయంలో ముందస్తు చర్యలు తీసుకోకపోతే రైతులకు ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకొని గోడౌన్ సదుపాయం, రవాణా గురించి చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు సహాయం చేసే విషయంలో రాజకీయాలకు తావులేదన్నారు. తెలంగాణ రాక ముందు కరువు మండలాల లీస్టులో తొగుట, రాయపోల్, దౌల్తాబాద్ మండలాలు ఉండేవని కేసీఆర్





వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు, రంగనాయకసాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్మించి గోదావరి జలాలు పారించిన తర్వాత కరువు మాయమైందన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మించుకున్నా ఉప కాలువలు లేకపోవడంతో తొగుట మండలంతో పాటు దుబ్బాక నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో సాగునీరు ఉపయోగించుకోలేని పరిస్థితి ఉందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుండి కాలువల నిర్మాణం కోసం అసెంబ్లీ లో నీలదీసినా, ప్రభుత్వంకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి, ఇంచార్జి మంత్రులు ఇప్పటికైనా స్పంధించి ఉప కాలువలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహ్మద్ సమీర్ అహ్మద్ ఖాన్, మార్కెట్ కార్యదర్శి స్వామి, సొసైటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లు కె. హరికృష్ణారెడ్డి, కుర్మ యాదగిరి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, ఐకేపీ ఏపీఎం బాబురావు, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, సిరినేని గోవర్ధన్ రెడ్డి, వెల్బుల స్వామి, బక్క కనకయ్య, సుతారి రమేష్, కంది రాంరెడ్డి, బోదనం కనకయ్య, శ్రీశైలం, నర్సెట్టి మల్లేశం, మధుసుదన్ రెడ్డి, రాజిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మాదాసు ఆరుణ్ కుమార్, గొడుగు ఐలయ్య, నరెందర్ గౌడ్, బాలరాజు, తగరం ఆశోక్, అంజయ్య, మంగ యాదగిరి, మహేష్, శ్రీనివాస్ గౌడ్, బండారు స్వామిగౌడ్, రమేష్ గౌడ్, సంతోష్, జహంగీర్, రాంబాబుతో పాటు ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

#### సిరిసిల్లా రాజేశం కుటుంబానికి అండగా ఉంటాం

ఆకాల మరణం పొందిన మండలంలోని వెంకట్రావుపేట గ్రామ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సిరిసిల్లా రాజేశం కుటుంబానికి అండగా ఉంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. వెంకట్రావుపేటలో ఆయన కుటుంబీకులను ఎమ్మెల్యే పరామర్శించి ఆయన మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. రాజేశం లేని లోటు తీరనిదని, వారికి బాసటగా నిలుస్తామన్నారు.



## శబరిమలై దర్శనానికి అయ్యప్ప స్వాముల పాదయాత్ర

బెజ్జంకి అక్టోబర్ 15(ప్రజాజ్యోతి): శబరిమలై దర్శనానికి అయ్యప్ప స్వాముల పాదయాత్ర ప్రారంభమైంది. అయ్యప్ప మాల స్వీకరించిన భక్తుడు గడిపె నాగరాజు ఆధ్వర్యంలో, శబరిమలై కి సుమారు 1600 కిలోమీటర్ల మేర రెండవ సారి జరిగే పాదయాత్రలో అయ్యప్ప మాలధారులు మండలంలోని దాచారం గ్రామానికి చెందిన గాజె రాజు, గాగిల్లాపూర్ కు చెందిన కొమిరె వర్ధన్ గౌడ్, బొల్లం శ్రీధర్, దాసరి రవి, బెజ్జంకి, ఇల్లంతకుంట స్వాములు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆశీస్సులతో పాడి పంటలతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని వేడుకుంటూ పాదయాత్ర చేస్తున్నట్లు గాజె రాజు తెలిపారు.

## కారు స్కూటీ ఢీకోని వ్యక్తి మృతి



కొండపాక: అక్టోబర్ 15 ప్రజాజ్యోతి కారు స్కూటీ ఢీకోని వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామం లోని రాజీవ్ రహదారి వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కాశనగర్ కు చెందిన మహమ్మద్ అసిఫా (23), మహమ్మద్ గోరెమియా(60) లు రేషన్ బియ్యం తీసుకురావడాని బైకు (స్కూటీ ) పై తిమ్మారెడ్డిపల్లి రోడ్డు దాటడంకోసం యుటర్న్ అవుతుండగా వెనుకాల వస్తున్న కారు స్కూటి ను ఢీకోట్టడంతో స్కటి పైన ఉన్న ఆసిఫా కు గోరెమియా కు తీవ్ర గాయలు కాగ వారిని అంబులేన్స్ సమయం తో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఆసిఫా మృతి చెందినది .

## గౌరవప్రదంగా జీవించాలి



కొండపాక అక్టోబర్ 15 ప్రజాజ్యోతి కొండపాక జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు మహిళల రక్షణ, షీ టీమ్ విధులు, ర్యాగింగ్, సైబర్ నేరాలు, గుడ్ టచ్ . బ్యాడ్ టచ్ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, గజ్వేల్ షీ టీమ్ బృందం పాల్గొని అపరిచితుల ఫోన్ కాల్స్ నమ్మ వద్దని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి పెట్టాలన్నారు, మహిళల భద్రత మా బాధ్యత అని చెప్పారు.ఇబ్బంది ఎదురైతే డయల్ 100 .షీ టీమ్ నంబర్ 8712667343 కి సమాచారం ఇవ్వాలనిసూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎఎస్ఐ సువర్ణ, ఏఎస్ఐ శ్రీరాములు, కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మైనంపల్లి హన్మంతరావు



ప్రజా జ్యోతి వర్గల్ అక్టోబర్ 15: సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి పిలుపుమేరకు సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మల్లారెడ్డి పల్లిలోని ఎర్రవల్లి శ్రీనివాసరెడ్డి నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆత్మీయ మిత్రుడు శ్రీనివాస్ రెడ్డి గృహ ప్రవేషానికి రావడం చాలా ఆనందంగా ఉందని, శ్రీనివాస్ రెడ్డి కుటుంబీకులు చూపిన మర్యాద, ప్రేమానురాగాలు ఎప్పటికీ మరువలేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రఘువర్ధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి సిద్దిపేట జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు విజయ్, ఆత్మకమిటి డైరెక్టర్ మల్లారెడ్డి,ములుగు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా,చాట్లపల్లి హన్మంత రెడ్డి,రాచమల్ల బంగారు రెడ్డి, ఇక్బాల్ భాయ్,జానీ భాయ్,మజీద్ పల్లి చెన్నయ్య,మనోహర బాద్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి, కాళ్లకల్ నాగరాజు, జనార్ధన్ రెడ్డి నర్సింగ్ రావు,వెంకట్ రెడ్డి,సుధాకర్ నితిన్ రెడ్డి,వర్గల్ మండల్ యువజన కాంగ్రెస్ నాయకులు సాయికుమార్, నందకుమార్ ,మహబూబ్,పిట్ల కృష్ణ, శ్రవణ్ కుమార్ రెడ్డి, కార్తీక్,ప్రశాంత్,సుధాకర్,వెంకటేష్,రాజు శ్రీకాంత్,భాస్కర్ కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి ప్రత్యేక తరగతులను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు

దౌల్తాబాద్ అక్టోబర్ 15: ప్రజా జ్యోతి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో పదవ తరగతి ప్రత్యేక తరగతులను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల విద్యాధికారి గజ్జల కనకరాజు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వార్షిక పరీక్షల కోసం విద్యార్థులకు తగు సూచనలను తెలియజేశారు.ఇప్పటి నుండి ప్రత్యేక ప్రణాళికతో విద్యార్థులు కష్టపడి చదువుతేనే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు సంజీవ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,సిఆర్పి రాజు,చంద్రమౌళి పాల్గొన్నారు.



## ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

దౌల్తాబాద్ అక్టోబర్ 15: ప్రజా జ్యోతి ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బుధవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉమ్మడి నర్సింహా రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి అధర్య పడవద్దని అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ రహీమొద్దీన్,,అప్పవారి శ్రీనివాస్,పబ్బ అశోక్ గుప్తా, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి



కొండపాక: అక్టోబర్ 15 ప్రజాజ్యోతి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలిక చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన కుకునూ ర్పల్లి మండల కేంద్రంలో జరిగింది. వివరాల ప్రకారం, మల్లం అయిలయ్య కుమార్తె మేఘనా(13) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నది .ఈనెల 6న స్కూల్కి వెళ్తుండగా రోడ్డు దాటే సమయంలో బైక్ ఢీకొట్టింది. తీవ్ర గాయాలవల్ల మొదట ములుగు మండలంలోని ఆర్విఎం ఆసుపత్రికి, తర్వాత హైదరాబాద్ యశోదా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. మేఘన మృతి పట్ల కుక్కునూరు పల్లిలోవిషాదఛాయలుముకున్నాయి. పాఠశాల ఉపాధ్యాయులు సహా విద్యార్థులు తీవ్ర విషాదా నికి గురయ్యారు.

### రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు

## పల్లోటి స్కూల్ విద్యార్థి ఎంపిక



బెజ్జంకి అక్టోబర్ 15(ప్రజాజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 69వ ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మండలంలోని సెయింట్ విన్సెంట్ పల్లోటి విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దానబోయిన మనీషా అండర్-17 బాలికల విభాగంలో 800మీ పరుగు పందెంలో అద్భుత ప్రతిభ కనబరిచి రెండవ స్థానంలో నిలిచి, త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ ప్యూలా, మనీషాను పుష్పగుచ్ఛంతో అభినందించారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచి జిల్లా పేరును పాఠశాల కీర్తిని ముందుకు తీసుకెళ్ళాలని మనీషాకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు అనిల్, దశరథ్ లను ప్రిన్సిపల్ అభినందించారు.

# గ్రామాల్లో రోడ్లు అస్తవ్యస్తం

### గ్రామాలలోకి వెళ్లాలంటే నరకయాతన

### పట్టించుకోని అధికారులు

### ఆర్ అండ్ బి. పీఆర్ రోడ్ల పరిస్థితి అధ్వానం

### మరమ్మత్తులు చేపట్టాలని గ్రామాల ప్రజలు విజ్ఞప్తులు

రాయపోల్.ఆక్టోబర్ 15 .(ప్రజా జ్యోతి): రాయపోల్ మండలంలోని గ్రామాల్లో రోడ్ల పరిస్థితి అద్వానంగా మారడంతో రోడ్డుపై నడవాలంటే ప్రయాణికులకు నరకయాతన పడాల్సి వస్తుంది. ఆర్ అండ్ బి రోడ్లు. పంచాయతీరాజ్ రోడ్లు సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలో ఏ గ్రామానికి వెళ్లిన రోడ్ల పరిస్థితి మరి అద్వానంగా మారడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. రోడ్లపై ఏర్పడ్డ గుంతలపై కనీసం ప్యాచ్ వర్క్ చేయకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతు న్నారు. అడుగడుగునా గుంతలు ఏర్పడి రాకపోకలకు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇందులో భాగంగానే వడ్డేపల్లి నుంచి నాచారం వరకు వెళ్లి ఆర్ అండ్ బీ రోడ్డు అడుగడుగునా గుంతలు ఏర్పడి





ప్రయాణికులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతలు చూసి మరో మార్గాన ప్రయాణం చేయాల్సిన పరిస్థితి దాపురించిందని ప్రయాణికులు ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ రోడ్డు మరమ్మతుకు నిధులు మంజూరు వచ్చిన ఇంతవరకు మరమ్మతు పనులు పనులు ప్రారంభించలేదు. ఈ రోడ్డు మరమ్మతు పనులను వెంటనే ప్రారంభించాలని పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే గజ్వేల్ అంకిరెడ్డిపల్లి రహదారి నుండి వీరానగర్ వరకు రోడ్డు అద్వానంగా మారింది. రాయపోల్ మండల కేంద్రం నుండి రామ్ సాగర్ అంకిరెడ్డిపల్లి రోడ్డు కూడా కూడాఅడుగు అడుగున గుంతలు ఏర్పడి ప్రజలు ప్రయాణికులు హరిగోశపడుతున్నారుఈ రోడ్డు మరమ్మతు పనులను పూర్తి చేయాలని అధికారులకు నాయకులకు చెప్పుకున్న ఫలితం లేకుండా పోయిందని వీరనగర్ గ్రామస్తులు వాపోతున్నారు. రాయపోల్ పెద్దమ్మ గుడి నుంచి తిరుమలాపూర్ వరకు చిన్నపాటి వర్షానికి రోడ్డంత చిత్తడిగా మారి పోవడానికి ప్రయాణికులకు. వ్యవసాయదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయని ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్ల మరమ్మతుకు నిధులు కేటాయించాలని ఆయా గ్రామాల ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు రాయపోల్ విద్యార్థుల ఎంపిక



రాయపోల్. అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి): .సిద్దిపేట జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 14-10-2025 నాడు గజ్వేల్ లో జరిగిన జోనల్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ విద్యార్థులు ఏ, యశ్వంత్, జి.సౌమ్య అండర్ 14 విభాగంలో ద్వితీయ స్థానం సాధించి పెద్దపల్లి లో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనరాని, అలాగే సంగారెడ్డిలో జరిగే అండర్ 19వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఏ.సంజన ఎంపికైదని మండల విద్యాధికారు సత్యనారాయణ రెడ్డి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి గురువారం తెలిపారు. ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లుగారు మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కాగా రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికపోవడం పట్ల గ్రామస్తులు. యువజన సంఘాలు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## పరిశుభ్ర సిద్దిపేటకు అందరూ సహకరించాలి

### మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్

సిద్ధిపేట , అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) :సిద్దిపేట పట్టణంలో గృహాల నుంచి వెలువడే తడి, పొడి, హానికర చెత్తను వేరు చేయడం ఎంత ముఖ్యమో ప్రజలకు చాటి చెప్పే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ బుధవారం పలు పాఠశాలల విద్యార్థులతో కలిసి నిర్వహించారు.చెత్త వర్గీకరణపై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా విద్యార్థులు ప్రభాత ర్యాలీ చేపట్టారు.క్లీన్ సిద్దిపేట - బ్యూటిఫుల్ సిద్దిపేట,క్లీనింగ్ స్పేసెస్ - క్రియేటింగ్ హ్యాపీ ఫేసెస్ వంటి సందేశాలతో ప్లేకార్డులు ప్రదర్శించారు.హైదరాబాద్ రోడ్డుపై వ్యాపార ప్రాంతాలలో పేరుకుపోయిన ప్లాస్టిక్, వాడిన కవర్లను విద్యార్థులు స్వయంగా తొలగించారు.విద్యార్థుల మాదిరిగా ప్రతి కాలనీవాసి సంవత్సరంలో కనీసం ఒక్కరోజైనా శ్రమదానం చేయాలటూ కమిషనర్ పిలుపునిచ్చారు.జనసంచారం అధికంగా ఉండే బిజెఆర్ కూడలిలో క్రాంతి పాఠశాల విద్యార్థులు ఆకస్మికంగా ఫ్లాష్ మోబ్ ప్రదర్శించి అందరి దృష్టిని ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి, అర్పితా రెడ్డి,ఐటిసి వౌవ్ , శ్రీ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-దేశంలోనే తెలంగాణ ముందంజ**

**-గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలి**

**-ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర మంత్రుల వీడియో కాన్ఫరెన్స్**

సిద్దిపేట, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) : జిల్లాల్లో అవసరమైనన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. సిద్దిపేట జిల్లా సహా రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగేందుకు రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇరిగేషన్ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మత్స్య మరియు క్రీడల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, సిఎస్ రామకృష్ణారావు మరియు ఇతర ఉన్నతాధికారులు కలిసి జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ మరియు సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఖరీఫ్ సీజన్లో అత్యధిక ప్యాడీ కొనుగోళ్లు జరుగుతున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.జిల్లాల్లో అవసరమైనన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.రైతులకు ఇబ్బందులు రాకుండా గన్నీ బ్యాగులు, ప్యాడీ క్లీనర్లు, మాయిశ్చర్ మీటర్లు, ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ట్రాన్స్పోర్ట్ సమస్యలు తలెత్తకుండా కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో పని చేయాలి అని సూచించారు.ఎఫ్సిఐతో పాటు ప్రైవేట్ గోదాములను కూడా వినియోగించుకోవాలి అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ దేశంలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోళ్లు జరిగే రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారుగతంలో లాగా





ఇప్పుడు కూడా సమస్యలేమీ లేకుండా పద్ధతిగా కొనుగోలు జరిగేలా చూడాలి అన్నారు.అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ముందుగానే అవసరమైన ఏర్పాట్లు చేయాలి అని సూచించారు.రైతులకు నీటి సౌకర్యం, కూర్చునే ఏర్పాట్లు, శానిటేషన్ లాంటి అంశాలపై దృష్టి పెట్టాలని అన్నారు.దీపావళి తర్వాత మొక్కజొన్న, సోయా పంటల కొనుగోళ్లు కూడా మొదలవుతాయని, అందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు.ప్రజా ప్రతినిధుల సమక్షంలోనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి అని ఆదేశించారు.ఎంఎస్పీ మరియు బోనస్ రైతులకు సకాలంలో అందేలా ట్యాబ్ ఎంట్రీలు సమయానికి పూర్తిచేయాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ హైమావతి సంబంధిత అధికారులతో సమావేశమై,కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు సమగ్రంగా ఉండేలా చూడాలన్నారు.తరచూ తనిఖీలు నిర్వహించి ట్రాన్స్పోర్ట్ సమస్యలు లేకుండా చూసుకోవాలని తెలిపారు.గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అవసరమైతే ట్రాక్టర్లను ధాన్యం రవాణాకు వినియోగించుకునేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారుహమాలీ సమస్యలు పరిష్కరించాలనీ, మిల్లర్లపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు.రైతుల బ్యాంక్, ఆధార్, మొబైల్ వివరాలు సరిచూసుకోవాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఎదురైతే రైతులు7995050809నంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పౌరసరఫరాల అధికారి తనూజ, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, వ్యవసాయ అధికారి స్వరూప రాణి, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, మార్కెటింగ్ అధికారి నాగరాజు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన వెంకట్రావుపేట విద్యార్థి

**విద్యార్థి శ్యాంసుందర్ ను అభినందించిన ఉపాధ్యాయులు**



తొగుట అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గజ్వేల్ లో జరిగిన జోనల్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వి. శ్యాం సుందర్ అండర్ 14 బాలుర విభాగములో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నయీమా కౌసర్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి శ్యాంసుందర్, వ్యాయమ ఉపాధ్యాయులు కనకయ్య లను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించిన అనంతరం వారు మాట్లాడుతూ తమ పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలకు ఎంపికవడం గర్వకారణం గా ఉందని, చిన్నతనం నుండే విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండి పట్టుదలతో కృషి చేస్తే మంచి క్రీడాకారులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ సంధ్యా రవీందర్ కుటుంబాన్ని పరామర్శించిన జర్నలిస్టులు



దౌల్తాబాద్ అక్టోబర్ 15: ప్రజా జ్యోతి మాజీ ఎంపీపీ గంగాధరి సంధ్యా రవీందర్ తల్లి ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకున్న దౌల్తాబాద్ మండల జర్నలిస్టులు బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోవడం ఎంతో బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్క్లబ్ అధ్యక్షుడు లింగాల రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు బ్యాగరి శంభులింగం, కోశాధికారి ముద్రకోళ్ళ యాదగిరి,ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి తదితరులున్నారు.

## నేడు కొవ్వత్తుల ర్యాలీ

**రేవా ప్రధానకార్యదర్శి పోనమల్ల రాములు**



సిద్దిపేటరూరల్,అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):- ఉద్యోగులు పదవి విరమణ పొందినా వారికి రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వటంలో ప్రభుత్వ వైఫల్యం చెందిందని రిటైర్డ్ ఎంప్లాయిస్ వ్ఫెర్ అసోసియేషన్(రేవా) ప్రధాన కార్యదర్శి పోనమల్ల రాములు తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా రేవా ఆధ్వర్యంలో గురువారం రోజున సాయంత్రం ఐదు గంటలకు స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద క్యాండిల్స్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రధాన కార్యదర్శి పోనమల్ల రాములు, కార్యదర్శి ఎం.డి సలీమ్ లు తెలిపారు. ప్రభ్యుత్వ రిటైర్ అయి 18 నెలలు కావస్తున్న ఒక్క పైసా కూడా ఇవ్వక పెన్షనర్లను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బంది పెట్టడం వలన పెన్షనర్లు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని, మరికొందరు ఆవేదనతో చనిపోయారన్నారు. చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని, ప్రభుతానికి కనువిప్పు కలగలని ఇట్టి క్యాండిల్స్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి ర్యాలిని జిల్లాలోని రిటైర్డ్ అయిన బకాయిలు రాని ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశ్రీ రాష్ట్ర అధ్యక్షునిగా శ్రీహరి ఎన్నిక

**వర్షం వ్యక్తం చేసిన ఆరోగ్య శ్రీ సిబ్బంది**



దుబ్బాక ప్రతినిధి, అక్టోబర్ 15( ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉత్తమ సేవలందించ డంతో బుధవారం రోజున 33 జిల్లాల ఆరోగ్యశ్రీ డీఈఓ ల సమక్షంలో దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి చెందిన శ్రీహరిని రాష్ట్ర ఆరోగ్యశ్రీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతేకా కుండా సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆసుపత్రిలో డిఈఓ పనిచేస్తున్న సంతోష్ కుమార్ ను రాష్ట్ర ఆరోగ్యశ్రీ డీఈవోల కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మంలో నిర్వహించిన 33 జిల్లాల ఆరోగ్యశ్రీ డీఈవోల సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాపై



నమ్మకం ఆరోగ్యశ్రీ సభ్యులు ఈ పదవిని అప్పగించడం మాపై మరింత బాధ్యత జరిగిందన్నారు. రోగులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మరింత సేవ చేసే భాగ్యం లభించడం సంతోషకరంగా ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా , కోశాధికారిగా మమ్మల్ని ఎన్నుకున్నందుకు, మా ఎన్నికల సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## డిఆర్ సిసి, కంపోస్ట్ షెడ్ లను పర్యవేక్షించిన జిల్లా అడిషనల్ కలెక్టర్



హుస్నాబాద్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పట్టణంలో గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ హుస్నాబాద్ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గరీమా అగ్రవాల్ డిఆర్ సిసి, కంపోస్ట్ షెడ్ లను పర్యవేక్షించడం జరిగింది. చెత్త విభజనకు సంబంధించిన వాటి పై



అధికారులకు, సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ అభివృద్ధి పనులను కూడా పర్యవేక్షించడం జరిగింది. బెజ్జంకి స్కూల్ హాస్టల్ ను సందర్శించి స్కూల్ విద్యార్థులతో మాట్లాడటం జరిగింది. అడిషనల్ కలెక్టర్ గారితో పురపాలకసంఘ కమిషనర్ మల్లికార్జున్, అసిస్టెంట్ ఇంజనీర్ పృధ్వి రాజ్ ఉన్నారు.





మధ్యాహ్న భోజన మెనూ కేవలం కాగితాలపైనేనా

మారని పాఠశాలల తీరు



సిద్దిపేట అర్బన్, అక్టోబర్15(ప్రజాజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించాల్సిన మధ్యాహ్న భోజన మెనూ కేవలం పేరుకు మాత్రమే మిగిలింది. నియమాల ప్రకారం మెనూ పాటించాల్సింది తాము ఇష్టమొచ్చినట్టు నిర్వహిస్తూ విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారు.జిల్లా కలెక్టర్ స్వయంగా పర్యటించి ఒక ఉపాధ్యాయురాలిని సస్పెండ్ చేసిన ఘటన అందరికీ తెలుసు. అయినా పాఠశాలల్లో మార్పు లేదు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి ప్రభుత్వ పాఠశాలలో పరిస్థితి దారుణంగా ఉందని తల్లిదండ్రులు వాపోతున్నారు.మార్కెట్లో కూరగాయల ధరలు ఎక్కువగా ఉన్నాయని, మూడు నెలలుగా మెస్ చార్జీలు రాలేదని ఇదే సమాధానం వంటశాల సిబ్బంది నుంచి వస్తోందని విద్యార్థులు చెబుతున్నారు. ఫలితంగా విద్యార్థులకు కుళ్ళిపోయిన కోడిగుడ్లు, పలుచని కూరలు,నీళ్ళ చారు వడ్డిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.విద్యార్థులను ఎండలో నిలబెట్టి భోజనం వడ్డించడం, డైనింగ్ హాల్లో విరిగిపోయిన బెంచీలు, కుర్చీలు స్టోర్రూమ్లోకి మార్చేయడం వంటి ఘటనలు తల్లిదండ్రుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హై స్కూల్ సెక్షన్లో వంటమనిషి లేకపోవడంతో, ప్రైమరీ వంటకారిణులతోనే సర్దుకుపోతున్నామని ఉపాధ్యాయులు అంగీకరించారు.

## రాష్ట్రబంద్ ను విజయవంతం చేయండి

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొనగం రాజేశం గౌడ్



బెజ్జంకి అక్టోబర్15,(ప్రజా జ్యోతి): బీసీ రిజర్వేషన్ 42శాతం అమలుకు ఉద్యమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొనగం రాజేశం గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున ఆయన బెజ్జంకి మండల కేంద్రంలో మాట్లాడుతూ, దేశ చరిత్రలో ఏ నాయకుడు, ఏ పార్టీ చేయని తెగింపు నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నారని, ఈ నిర్ణయాన్ని మింగుడు పడని కొన్ని అగ్రవర్ణ పార్టీలు, బీసీల నోటికాడబుక్కని లాక్కున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలను కేవలం ఓట్లు వేసి యంత్రాలుగానే రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని, బీసీలు 42 శాతం రిజర్వేషన్ కోసం మరింత బలంగా ఉద్యమించే లక్ష్యంతో ఈనెల 18వ తేదీన బందుకు పిలుపునిచ్చారని ఆయన తెలిపారు. జెండాలు ఎజెండాలు, పార్టీలు పక్కనపెట్టి బీసీలందరూ కలిసి ఉద్యమించే సమయం ఆసన్నమైందని అన్నారు. బంద్ విజయవంతం చేసేందుకు, బీసీ కుల విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు జేఏసీగా ఏర్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 18న జరిగే బందుకు మండలంలోని అన్ని వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలు సహకరించాలని, మండల వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని బిసి కుల సంఘాల నాయకులు బంద్ లో పాల్గొని, బందును విజయవంతం చేయాలని కోరారు.

# హుస్నాబాద్ పట్టణంలో ఓటు చోరీపై అవగాహన ర్యాలీ

### పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పట్టణంలో ఓటు చోరీపై అవగాహన ర్యాలీ నిర్వహించగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఓటు చోరీతో ఫలితాలను తారుమారు చేసి గద్దెనెక్కారన్నారు. బుధవారం ఓటు చోరీ పై కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన ఓట్ చోరీ ర్యాలీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అనభేరి చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఓటు చోరీ తోనే ఉత్తర భారత







దేశంలో బిజెపి ప్రభుత్వం పాగా వేయగలుగుతుందని దక్షిణ భారతదేశంలో సైతం ఈ పాలసీని అమలు చేయాలని చూస్తుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్థాయి మండల స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి రాజస్థాన్, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలలో ఓటు చోరీ ఎలా జరుగుతుందని వివరించాలని తెలిపారు. ఒక్క ఓటు చోరీ చేస్తే ఎదుటి పక్షం వారికి రెండు ఓట్లు చీరినట్లు అవుతుందని కాంగ్రెస్ కార్యకర్తలు తమ గ్రామంలోని ఓటర్ లిస్టులో ఎవరిదైనా ఓటు చోరీకి గురైనట్లు తెలిస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.ఓటు ప్రాముఖ్యతపై, ఓట్ చోరీపై ప్రజలకు తెలియజేయడానికే ఓట్ ర్యాలీ, సంతకాల సేకరణ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న జరిగే తెలంగాణ బంద్ ను

# విజయవంతం చేయండి

### బీసీ ఐక్య వేదిక పిలుపు

హుస్నాబాద్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):హుస్నాబాద్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో గురువారం బీసీ ఐక్య వేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశం లో బీసీ లకు స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ సాధించుటకు చేపట్టబోయే ఉద్యమాలపై చర్చ జరిగింది. రాష్ట్రములో బీసీ జేఏసీ, బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ల ఆధ్వర్యంలో జరిగే ఉద్యమాలను విజయవంతం చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశం లో 50 మందికి పైగా పాల్గొన్నారు. కాంగ్రెస్, సిపిఐ, బీజేపీ, బిఎస్ పి, బీసీ కుల సంఘాలు, జేఏసీ, విద్యార్థి సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక హుస్నాబాద్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బీసీ ఐక్య వేదిక కోఆర్డినేటర్ గా మేకల వీరన్న యాదవ్ ను ఎన్నుకున్నారు.ఈ సమావేశం మహాత్మా జ్యోతి భా పులే, సావిత్రి భాయి పులే, సాహుమహారాజు, అంబేద్కర్, పెరియార్, బీపీ మండల్, రామ్ మనోహర్ లోహియా సామాజిక విప్లవ కారుల త్యాగాలను గుర్తుచేసుకుంది. వారి ఆలోచన విధానం లో ముందుకు నడవాలని, బీసీ కులాలు ఒకే తాటిపైకి వచ్చి బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని ఐక్యవేదిక పిలుపు నిచ్చింది. ఈ బంద్ కు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, చిరు వ్యాపారులు, వాణిజ్య సంస్థలు, హోటల్స్, కిరాణా, బట్టల షాపులు, సినిమా టాకీస్ లు సహకరించి బంద్ ను విజయవంతం చేయాలని బీసీ ఐక్య వేదిక కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిత్తారి రవీందర్, మాజీ సర్పంచ్ కోహెడ కొమురయ్య, అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య , బిఎస్పి హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ, వల్లపు రాజు, దండి లక్ష్మి , కాంగ్రెస్ నాయకులు మార్క అనిల్ గౌడ్, గంపల శ్రీనివాస్, హుస్నాబాద్ గీతా పారిశ్రామిక సహకార సంఘం (సొసైటీ) అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్, పున్న సది, కోడం ప్రభాకర్, హసన్, కోమటి సత్యనారాయణ, పోతారం (ఎస్) మాజీ ఎంపిటిసి బొమ్మగాని హరిబాబు




గౌడ్, సంకల్ప స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వలస సుభాష్ చంద్ర బోస్, బీజేపీ పార్టీ హుస్నాబాద్ టౌన్ మాజీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, సిపిఐ నాయకులు గడిపే మల్లేష్, బిఆర్ఎస్ నాయకులు ఇంద్రాల సారయ్య, బూర వెంకన్న గౌడ్, బైకని వెంకటేష్ యాదవ్, జేఏసీ నాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య, మెతుకు కొమురయ్య, యాదవ సంఘం నాయకులు, గొర్ల లింగయ్య, గొర్ల వెంకన్న, మేదరి సంఘం నాయకులు శ్రీనివాస్, రజక సంఘం నాయకులు పున్న సారయ్య, గౌడ సంఘం నాయకులు పూదరి రవీందర్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, స్వర్ణకారుల సంఘం నాయకులు భూశంకరచారి, శాలివాహన సంఘం నాయకులు మొండయ్య, భీమయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు కేశవేణి రమేష్, కాషబోయిన రవి, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకురాలు పెట్టుగడి సాయి లక్ష్మి, ఏఐవైఫ్ నాయకులు జనగామ రాజకుమార్, పోలోజు రాజేష్, బీజేపీ నాయకులు వరయోగుల అనంత స్వామి, వెల్దండి సంతోష్, పిన్నోజు సంజీవ్, గొర్ల రాజ కొమురయ్య, పూదరి రామస్వామి గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్, మల్లేశం, బొమ్మ శ్రీశైలం, కనకయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణాపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

### హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి

హుస్నాబాద్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ మండలంలోనిపందిల్ల గ్రామ శివారులో కాశపోయిన వానిష్ ట్రాక్టర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి డ్రైవర్ ను అరెస్టు చేయడం జరిగింది. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు.

## తల్లి హత్య కేసులో ఇద్దరికీ యావజ్జీవ శిక్ష

సిద్దిపేట, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) : ములుగు ప్రాంతంలో సంచలనం రేపిన తల్లి హత్య కేసులో కోర్టు కఠిన తీర్పు వెలువరిసింది. కన్నతల్లిని హత్య చేసి ఆభరణాలు దొంగిలించిన కేసులో నిందితులైన మిరియాల ఈశ్వర్ (23) , అతని స్నేహితుడు పర్వతం రాము (21)లకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు మొత్తం రూ.22,000/- జరిమానా విధిస్తూ సిద్దిపేట ఒకటవ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు జడ్జి జయప్రసాద్ గారు ప్రకటించారు. 24 ఆగస్టు 2023 అర్ధరాత్రి హత్య జరగగా, ఫిర్యాదుదారు సైదులు, మృతురాలి చిన్న కుమారుడు, తన అన్న ఈశ్వ‌ర్ అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ కేసు నమోదు చేసి,గజ్వేల్ రూరల్ సీఐ జానకిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టడంతో నిందితులు అరెస్టయ్యారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎస్.యం. విజయ్ కుమార్, ఐపీఎస్ మాట్లాడుతూ నేరస్థులు ఎంత తెలివిగా దాగినా, చట్టం ముందు నిలబడాల్సిందేనని , ఈ కేసు తీర్పు బాధితులకు న్యాయం చేస్తూనే సమాజానికి హెచ్చరికగా నిలుస్తుందన్నారు.ఈ దర్యాప్తులో ఎస్ఐ విజయ్ కుమార్, సీఐలు జానకిరామ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఏసీపీ నరసింహులు, కోర్టు మానిటర్ అధికారులు కీలక పాత్ర పోషించారని అభినందిస్తూ, త్వరలో ప్రత్యేక పురస్కారాలు అందజేస్తామని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలుగవద్దు

### జిల్లా కలెక్టర్ కె.హైమావతి



బెజ్జంకి అక్టోబర్ 15(ప్రజాజ్యోతి): వానాకాలం సీజన్ లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా, వరి ధాన్యాన్ని తడవకుండా కొనుగోళ్లను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులకు సూచించారు. బెజ్జంకి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ధాన్యంలో తేమ 17 శాతం మించుకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. తేమ శాతం కలిగిన ధాన్యాన్ని వెంటనే, తూకం జరిపి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులకు తెలిపారు. ధాన్యం విక్రయించిన వెంటనే మద్దతు ధర రైతుల ఖాతాలో జమ చేయబడుతుందని అన్నారు. రాబోయే రోజులలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఓ ప్రవీణ్, ఏపీఎం పరశురాములు, వ్యవసాయాధికారి సంతోష్, సీసీ లు తిరుపతి, యాదయ్య, పంచాయితీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, వీఓఏ లు తదితరులు పాల్గొన్నారు.



## సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా దేవ సాని వాసుదేవ్



గజ్వేల్ అక్టోబర్ 15(ప్రజా జ్యోతి): సిద్దిపేట జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం 2025-26 సంవత్సరపు ఎన్నికలు నేడు ఎన్నికల అధికారి సిహెచ్. నరసింహులు ఆధ్వర్యంలో హోరాహోరీ పోటీలోజరిగాయి.నూతనంగా ఎన్నికైన సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ మాట్లాడుతూ పద్మశాలీలు జిల్లాలో వివిధ హోదాలో, వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేయుచున్నారు వారందరికీ ఐకమత్య కోసం, వారి సమస్యలను పరిష్కారం కోసం మేమంతా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో రెండోసారి కూడా మమ్ములను గెలిపించుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. మేము ఎల్లప్పుడూ ఉద్యోగులకు అండగా ఉండి పోరాడుతా మన్నారు. వధూవరుల పరిచయ వేదిక ద్వారా పెండ్లి సంబంధాల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినాము అన్నారు.పెండ్లి సంబంధాలు ఏమైనా ఉంటే వాట్సాప్ గ్రూప్ ద్వారా బయోడేటా, ఫోటో పంపించమన్నారు. ఉద్యోగస్తుల అందరికీ గ్రూప్ ఇన్సూరెన్స్ చేపిస్తామని, కొత్త సభ్యత్వం కార్యక్రమం చేపడతామని, తాత్కాలిక ఉద్యోగులను కూడా మన సంఘంలో సభ్యత్వం ఇచ్చి సంఘములో భాగస్వామ్యులను చేస్తామన్నారు.సంఘ పటిష్టత కోసం కృషి చేస్తామన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల విద్యాధికారి కి జగదేవపూర్ పిఆర్ టియుటిఎస్ ఘనంగా సన్మానం



గజ్వేల్ అక్టోబర్ 15 : జగదేవపూర్ మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదులు ను పిఆర్ టియుటిఎస్ జగదేవపూర్ మండల శాఖ అధ్యక్షులు చిలుకూరి వెంకట్రాం రెడ్డి ప్రధాన కార్యదర్శి రాత్లావత్ బొద్దు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర సీనియర్ నాయకులు పెద్దలు పిన్నింటి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వంగ శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, రఘురాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎల్ ఎఫ్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్ రావు మండల అసోసియేట్ అధ్యక్షులు నగేష్, ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, కార్యదర్శి రంజిత్ కుమార్ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి , నర్సింలు,షకీరా బేగం తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఆధునిక పితామహుడు ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

### పాల్గొన్న జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి

హుస్నాబాద్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి జిల్లా గ్రంధాలయ చైర్మన్ లింగమూర్తి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. ఆధునిక పితామహుడు భరతమాత ముద్దుబిడ్డ దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీడని కొనియాడారు. విద్యార్థులు వారిని స్ఫూర్తి పొందుతూ గొప్ప శాస్త్రవేత్తగా ఎదగాలని ఆయన ఆకాశించారు. భారత రక్షణ రంగాన్ని బలోపేతం కోసం నిరంతరంగా శ్రమించిన మహానుభావుడని అన్నారు. విద్యార్థులు



ఇష్టపడి చదవాలని పేర్కొన్నారు. చదువు ద్వారా ఉన్నతమైన వ్యక్తులుగా తయారవుతున్నారని అన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలు పెట్టుకోవాలని పేర్కొన్నారు.భారత దేశపు మూడు అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మ భూషణ్ 1981లో, పద్మ విభూషణ్, 1990 లో, భారత రత్న 1997 లో తోపాటు 40 విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు, పొందిన వ్యక్తి కలామ్ అన్నారు. జూలై 18, 2002 న కలామ్ భారత రాష్ట్రపతిగా ఎన్నికై, జూలై 25న పదవీ స్వీకారం చేశారన్నారు. భారత దేశపు యువతను వెన్ను తట్టి ప్రోత్సహించే ఉద్దేశంతో తన ఆత్మ కథ వింగ్స్ ఆఫ్ ఫైర్ లాంటి



పుస్తకాలు అనేకం వ్రాశారన్నారు. రాష్ట్రపతిగా కూడా సేవలందించిన మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలాం జూలై 27, 2015 హఠాన్మరణానికి గురయ్యారు. ఇలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడవాలన్నారు. అలాగే పిల్లల్లో విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులులోని ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించి దేశానికి మంచి శాస్త్రవేత్తలుగా అందించి మన సమాజాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సిబ్బంది విద్యార్థినిలు లింగమూర్తిని సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రముఖ సామాజికవేత్త వలస సుభాష్



చంద్రబోస్, ప్రత్యేక అధికారిని రాగుల మమత యాదవ్, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి -పోలీస్ కమిషనర్ ఎస్.ఎమ్. విజయ్ కుమార్



సిద్దిపేట ,అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి) :దీపావళి పండుగను ప్రజల భద్రతతో పాటు సంతోషంగా జరుపుకోవడానికి బాణాసంచా విక్రయాలపై కఠిన నియంత్రణలు పాటించాలని పోలీస్ కమిషనర్ ఎస్.ఎమ్. విజయ్ కుమార్ హెచ్చరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో పట్టణాలలో, మండల కేంద్రాలలో, ఆయా గ్రామాలలో తాత్కాలికంగా షాపులు ఏర్పాటు చేసుకునే షాపుల యజమానులు సంబంధిత ఏసీపీల పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలని సూచించారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసే బాణాసంచా షాపుల వద్ద ఎలాంటి ప్రమాదం జరగకుండా అన్ని రకాల సేఫ్టీ మెజర్స్ తీసుకోవాలని. సూచించారు. ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసిన, సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా దుకాణాలు ఏర్పాటు చేసిన, విక్రయాలు జరిపిన, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.బాణాసంచా దుకాణాలతో ప్రజలకు ఏదైనా ఇబ్బందికరంగా ఉంటే వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు కాల్ చేసి వివరాలు తెలపాలని సూచించారు

## ర్యాగింగ్ ఒక విష సంస్కృతి -త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్



సిద్దిపేట , అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) : ర్యాగింగ్ అనేది ఒక విష సంస్కృతని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ విద్యార్థులకు తెలిపారు.సిద్దిపేట గవర్నమెంట్ మెడికల్ కాలేజ్లో విద్యా సంవత్సరం ప్రారంభ సందర్భంగా నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రామ్లో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ ర్యాగింగ్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి విద్యార్థులను భయపెట్టడం, అవమానించడం, అసభ్యంగా ప్రవర్తించడం ర్యాగింగ్ చట్టం పరిధిలోకి వస్తాయని హెచ్చరించారు.సిగరెట్, గుట్కా, గంజాయి వంటి మత్తుపదార్థాలకు ఆకర్షితులవద్దని సూచించారు.లక్ష్యాన్ని గుర్తుంచుకుని కష్టపడి చదివితేనే ఉన్నత స్థాయికి చేరుకోగలమని ప్రేరణ నిచ్చారు.మెడికల్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ విమల థామస్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రేపు గజ్వేల్ లో 'వేలూరు ఆత్మహత్యల గోస పుస్తకావిష్కరణ' హాజరుకానున్న వ్యక్తిత్వ వికాస నిపుణులు వీరేందర్ మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహణ




గజ్వేల్ అక్టోబర్ 15(ప్రజా జ్యోతి): గజ్వేల్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కవి, రచయిత పులి రాజు రచించిన 'వేలూరు ఆత్మహత్యల గోస' పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని గురువారం గజ్వేల్ లోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహన కమిటీ పేర్కొంది. ఈ మేరకు బుధవారం గజ్వేల్ ప్రెస్ క్లబ్ లో పుస్తకావిష్కరణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూఏ గ్రామంలోనైనా 15, 20 సంవత్సరాలలో ఐదారు మంది రకరకాల కారణాలతో ఆత్మహత్య చేసుకుంటారు. కానీ సిద్దిపేట జిల్లా, వర్గల్ మండలం, వేలూరు గ్రామంలో 20 సంవత్సరాలలో 51 మంది ఆత్మహత్య చేసుకోవడం చాలా దురదృష్టకరమని, అందులో 44 మంది రైతులు, ఇందులో యాదవ సామాజిక వర్గం 20 మంది మొదటి స్థానంలోనూ, దళిత సామాజిక వర్గం 12 మంది రెండ 9 మంది స్త్రీలు ఉన్నారు. ఈ గ్రామంలోని ఆత్మహత్యలను చూసి చలించిన ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త పులి రాజు ఆ గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాల దగ్గరికి వెళ్లి ఆత్మహత్య చేసుకోవడం గల కారణాలను విశ్లేషించి దానికి అక్షర రూపం దాల్చారు. 'వేలూరు ఆత్మహత్యల గోస' అనే పుస్తకంలో వారి యదార్థ ఘటనలను వివరించడం జరిగిందన్నారు. ఈ పుస్తకాన్ని తేదీ.16న గురువారం రోజున మధ్యాహ్నం 12 గంటకు గజ్వేల్ లోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ వీరేందర్, కార్గిల్ యుద్ధ వ్యూహకర్త డాక్టర్ బి జె రావు, గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పెద్ది రాజు మరియు వేలూరు ఆత్మహత్య బాధిత కుటుంబాలను చేతుల మీదుగా ఈ పుస్తకం ఆవిష్కరింపబడుతుందని తెలిపారు. కావున రైతులు, రైతు అభిమానులు, సాహిత్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత పులి రాజు, జర్నలిస్టులు ఎల్లారెడ్డి, దాసరి కృష్ణ, కిరణ్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మల్లికార్జున్, కనకయ్య, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు అహ్మద్, ఉమర్, గంగిశెట్టి నర్సింలు, సామాజిక కార్యకర్త కళాధర్, సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు తోటపల్లిలో ఇసుక వేలం పాట



బెజ్జంకి అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) : మండలంలోని తోటపల్లి గ్రామంలో ఇటీవల సీజ్ చేసిన 6 ట్రిప్పుల ఇసుకను, నేడు గ్రామ పంచాయితీ వద్ద వేలం వేయడం జరుగుతుందని మండల తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ, ప్రభుత్వ ధర ఒక్క ట్రిప్పుకు 1150 రూపాయల చొప్పున, 6 ట్రిప్పులకు 6,900 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ వేలంపాటలో పాల్గొనేవారు రెండు వేల రూపాయలు, ముందుగా డిపాజిట్ చేయాలని, వేలంపాటలో ఎవరు ఎక్కువ పాడితే వారికే చెందుతుందని, వేలం గెలిచినవారు 24గంటల లోపు మొత్తం నగదును చెల్లించాలని, లేని పక్షంలో డిపాజిట్ జప్తు చేసి మళ్ళీ వేలం నిర్వహిస్తామని తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు.

## రోడ్డు నిబంధనలు పాటించాలి

-సీఐ ప్రవీణ్ కుమార్

సిద్దిపేట , అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) : ప్రాణాలను పణంగా పెట్టే డ్రంక్ , డ్రైవ్ కేసులపై జీరో టాలరెన్స్ విధానంతో ముందుకు సాగుతున్నామని,రోడ్డు నిబంధనలు పాటించడం ప్రతి డ్రైవర్ కర్తవ్యమని సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక డ్రంక్, డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడిపిన పద్నాలుగు మంది గుర్తింపబడ్డారు. ఒకటవ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. తరణి సమక్షంలో కోర్టులో హాజరుపరిచారు.వీరందరిపై కేసులు నమోదు చేస్తి 11,100 జరిమానా విధించగా, ఒకరికి ఒక రోజు జైలు శిక్ష విధించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిరోజూ డ్రంక్, డ్రైవ్ టెస్టులు కొనసాగుతాయని ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## వాహనదారులు హెల్మెట్ ధరించాలి -ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్ కుమార్



సిద్దిపేట , అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి): రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మైనర్ డ్రైవింగ్ చేసిన వారి తండ్రులను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి మైనర్ డ్రైవింగ్ ఎంత ప్రమాదమో అందులో ఉన్న శిక్షల గురించి కౌన్సిలింగ్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఈరోజు సిద్దిపేట పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు.నెంబర్ సరిగ్గా లేని వాహనాల పై కొంతమంది నేరస్తులు వచ్చి దొంగతనాలు చేయడం, చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు

# సమాజ శ్రేయస్సుకు, అభివృద్ధికి గ్రామీణ మహిళల పాత్ర అపూర్వమైనది

### ప్రతీ మహిళ గౌరవం,స్వేచ్ఛ,సమాన హక్కులతో ఎదగాలి మహిళల సామర్థ్యాన్ని,కృషిని గౌరవించుకుందాం డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు

గజ్వేల్ అక్టోబర్ 15(ప్రజా జ్యోతి): ఓర్పు, నేర్పు, సహనం, సౌశీల్యం, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకొనే ఔదార్యం, ఏదైనా సాధించే మనోధైర్యం నారీమణుల సొంతమని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామిడిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు.వ్యవసాయం గ్రామీణాభివృద్ధిని పెంపొందించడంలో ఆహార భద్రతను మెరుగుపరచడంలో గ్రామీణ మహిళల పాత్ర మరువలేనిదని బుధవారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో మహిళలతో కలిసి అంతర్జాతీయ గ్రామీణ మహిళ దినోత్సవాన్ని డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి



బ్యాగరి వేణుతో కలిసి నిర్వహించిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఏగొండ స్వామి, బ్యాగరి వేణు మాట్లాడుతూ ఓర్పు, నేర్పు, సహనం, సౌశీల్యం, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకొనే ఔదార్యం, ఏదైనా సాధించే మనోధైర్యం నారీమణుల సొంతమన్నారు. మహిళ అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళికలు రూపొందించి ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్ళాలన్నారు. మహిళలకు ఆర్థిక స్థిరత్వం కల్పించడంతోపాటు- వారి రక్షణ విషయాన్నీ ప్రభుత్వం పకడ్బందీగా తీసుకోవాలన్నారు.ఏ దేశమైనా ఆర్థిక సంవృద్ధి సాధించాలంటే గ్రామాలు, మహిళల పాత్రే కీలకమన్నారు. విశ్వవ్యాప్తంగా సమగ్ర, సుస్థిర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామీణ మహిళామణుల పాత్ర మరవలేనిదన్నారు.అంతర్జాతీయ గ్రామీణ మహిళా దినోత్సవం నాడు, భారత గ్రామీణ వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న మహిళల సామర్థ్యాన్ని, కృషిని మనం గౌరవించుకుందామన్నారు.ప్రభుత్వాలు విద్య, వైద్యం, ఆర్థిక స్వేచ్ఛ మరియు సమాన అవకాశాలను అందించి, వారిని బలోపేతంచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లమ్మ,అనిత, లక్ష్మి,మలవ్వ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.